

# ఈ హక్కుల ఉద్యమకారుడిని మరిచిందెన్నడు...

అయోధ్య వివాదంపై రెండు వారాల క్రితం అలహాబాద్ హైకోర్టు తీర్పు చెప్పింది. ఆ స్థలాన్ని మూడు భాగాలు చేసి ముగ్గురు కక్షిదారులకూ తలా కాస్త పంచిపెట్టింది. మసీదు కింద ప్రాచీన ఆలయం ఉన్నమాట నిజమేనంది. రాముడు అక్కడే పుట్టాడంది. అందుకు పురావస్తుశాఖ నివేదికే సాక్ష్యమంది. కట్టడం లోపల పెట్టిన రాముని విగ్రహాలను తీసేయాల్సిన అవసరం లేదంది. పూజలు కొనసాగించుకోవచ్చంది.

దేశాన్ని 15 రోజులు భయాందోళనలలో ఉంచీ ఉంచీ న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పు అది.

అది న్యాయంగానే ఉందా? నిష్పక్షపాతంగానే ఉందా? న్యాయసూత్రాలకు అనుగుణంగానే ఉందా? ప్రజాస్వామ్య వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టేదిగానే ఉందా?

ఎవరు చెప్పగలరు ఈ ప్రశ్నలకు వెంటనే జవాబులు? అంత జ్ఞానం, విశ్లేషణ, న్యాయబుద్ధి, చట్టపరిజ్ఞానం, నిర్భీతి, విశ్వసనీయత ఉన్న మనుషులు ఎవరు ఉన్నారు మన మధ్య?

ఆ రోజు రాష్ట్రమంతా ఒక పేరును పదేపదే తలుచుకుంది. బహుశా వేరే రాష్ట్రాలలోని ప్రజాస్వామికవాదులు కూడా ఆ పేరును తలపోసే ఉంటారు.

ఆ వ్యక్తి బాలగోపాల్ అని మేము ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మీకందరికీ కూడా తెలుసు.

ఈ సమాజానికి, సమాజంలోని ఆలోచనాపరులకు, ప్రజాస్వామిక వాదులకు ఉమ్మడి అంతరాత్మగా, వారి మెదడుగూట్లో దీపంలా వెలిగిన బాలగోపాల్ మనమధ్య లేక ఏడాది.

ఒక్క దుఃఖం 365 రోజులుగా విస్తరించి ఒక సంవత్సరపు వేదనగా ఘనీభవించి మరోసారి మన ముందుకు వచ్చి నిలబడింది.

ఈ ఏడాదిలో ఆయన్ని ఎన్నిసార్లు మనం సామూహికంగా మననం చేసుకున్నామో గుర్తుందా?

ఏడాది పొడవునా సాగిన ప్రత్యేక తెలంగాణ ఆందోళన, దానిపై పోలీసు నిర్బంధం, కేసులు, విద్యార్థుల ఆత్మహత్యలు, శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు, ఇటీవల హైకోర్టులో జరిగిన న్యాయవాదుల బైఠాయింపు – వీటన్నిటి గురించీ ఆయనుంటే ఏమనేవారో... అనుకోకుండా ఎవరమైనా ఉన్నామా? న్యాయం అటా ఇటా ఎటుందో సాధికారికంగా, సందేహాతీతంగా చెప్పేసేవారు కాదూ!

ఐదునెలల క్రితం ముంబాయి దాడి నిందితుడు అజ్మల్ కసబ్‌కు ప్రత్యేక కోర్టు ఉరిశిక్ష వేసింది. దాడి దుర్మార్గమే అయినా ఉరిశిక్ష కూడా దుర్మార్గమనే విలువను తమ చైతన్యంలో అంతర్భాగం చేసుకున్న వాళ్ళు తీర్పు వెలువడగానే

**ప్రజాస్వామిక వాదులకు ఉమ్మడి అంతరాత్మగా, వారి మెదడుగూట్లో దీపంలా వెలిగిన బాలగోపాల్ మనమధ్య లేక ఏడాది**

ఏం చేయాలి? మరణశిక్షను వ్యతిరేకించమని ప్రజలకు చెప్పి తీరాలి. కాని అందర్నీ ఒప్పించగల వాదనను సమకూర్చుకోవడం ఎలా? అదిగో... అప్పుడు మరోసారి గుర్తొచ్చారు బాలగోపాల్.

జూలై 14న సోంపేటలో కాల్పులు జరిగి ఇద్దరు చనిపోయారు. ప్రజల అభివృద్ధికి ప్రజలే మూల్యం చెల్లించుకోవాల్సిన ఈ వింత పరిస్థితి ఎందుకొచ్చిందో వివరించి చెప్పేవాళ్ల కోసం అందరూ వెతుక్కున్నారు. ఆ పోరాటాన్ని రగిలించిన బాలగోపాల్ దగ్గర అటువంటి పోరాటాలను గెలిపించడానికి అవసరమైన పనిముట్లు ఇంకేమేమి ఉన్నాయో తెలుసుకుందామని ఉవ్విళ్లూరారు. ఆయన ఉండుంటే అసలు ఇంత మూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం వచ్చేదే కాదని సోంపేటవాసుల నమ్మకం.

ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, జార్ఖండ్, లాల్‌గఢ్‌లలో నిత్య మారణకాండ సాగుతోంది? ఎవరు ఎవర్ని చంపినా ఆదివాసీయే నేలకొరుగుతున్నాడు. ఖనిజమా, భూమా, అడవా, అధికారమా, సార్వభౌమత్వమా దేనికోసం ఈ రక్తతర్పణం... అనుకోకుండా ఒక్కరోజు గడుస్తోందా? 'ఈ వేటను ఆపమని నినదించిన' మనిషి ఎటు పోయాడనే ఆలోచన మనసులోకి రాకుండా చేయడం ఎవరి తరం?

రెండు మూడు నెలలుగా కాశ్మీర్ నిప్పుల కొలిమిలో కాలుతోంది. చల్లని లోయ నిండా నిరసన జ్వాలలు. ముక్కుపచ్చలారని పిల్లలు సైతం పోలీసు కాల్పులలో ప్రాణాలు కోల్పోయారు. వంద రోజుల్లో వంద హత్యలు. టీవీలో చూసిన దృశ్యాలకే మనందరి మనస్సులూ కలతబారాయి. ఏడాది ముందయితే 'ఎందుకిలా జరుగుతోంది? దీనికి పరిష్కారమే లేదా?' అని కాశ్మీర్‌లో ఉన్నవాళ్ల కన్నా బాలగోపాల్‌నే ఎక్కువమంది అడిగి ఉండేవారు. పదోసారి శ్రీనగర్‌కు బయల్దేరి వెళ్లేముందో, తిరిగొచ్చాకో ఆయన ఆ ప్రశ్నకు ఒక రిపోర్టు రూపంలో జవాబు చెప్పి ఉండేవారు. కాశ్మీరీల గుండెచప్పుడు ఆయనకు వినిపించినంతగా కాశ్మీర్ బయట వేరెవరికీ వినిపించిన దాఖలాలు లేవు.

ఈ అన్ని సందర్భాలలోను, మరెన్నో ఇతర సందర్భాలలోను బాలగోపాల్ గొంతు వినిపించకపోవడం, బాలగోపాల్ సంతకంతో ప్రకటన వెలువడక పోవడం మాతోపాటు ఈ రాష్ట్ర ప్రజలందరికీ తీరని లోటేనని మానవ హక్కుల వేదిక నమ్ముతోంది. ఆ వెలితిని పంచుకోవడానికి, పూడ్చుకోవడానికే ఈ సంస్మరణ సభ. మాతోపాటు మీరు కూడా మీ జ్ఞాపకాలను గుండెల నిండా మోసుకురండి. శబ్దంగాను, నిశ్శబ్దంగాను బాలగోపాల్‌ను మరోసారి స్మరించుకుందాం రండి.

మానవ హక్కుల వేదిక (HRF)

*తేది : 11-10-2010* *ప్రచురణకర్త : కె.అనురాధ - 94912 33002*

# కె. బాలగోపాల్
## సంస్మరణ సభ

అక్టోబర్ 16, 2010
సా|| 6 నుండి 9 వరకు

విశాఖ పౌర గ్రంథాలయం
బి.వి.కె. కాలేజి దగ్గర
విశాఖపట్నం

వక్తలు :

**'మానవీయ విలువలు - బాలగోపాల్'** పై
**జి. హరగోపాల్,** ఎ.పి.సి.ఎల్.సి.

**'హక్కుల ఉద్యమం - బాలగోపాల్ కృషి'** పై
**బుర్ర రాములు**
హెచ్.ఆర్.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు

అధ్యక్షత :
**ఎస్.ఎన్. శ్రీనివాసరావు**
హెచ్.ఆర్.ఎఫ్., విశాఖ

**ఆవిష్కరణ :**

'హక్కుల ఉద్యమం-తాత్విక దృక్పథం' - బాలగోపాల్

'మా బాలగోపాల్'- హెచ్.ఆర్.ఎఫ్ 11వ బులెటిన్ -హెచ్.ఆర్.ఎఫ్. ప్రచురణలు

'మతతత్వం పై బాలగోపాల్' - హెచ్.బి.టి. ప్రచురణ

'రాజ్యం-సంక్షేమం' - బాలగోపాల్ ఉపన్యాసాలు - పర్‌స్పెక్టివ్స్ ప్రచురణ

బాలగోపాల్ ఆంగ్ల ప్రసంగాలు, ఇంటర్వ్యూలు CD-DVD సెట్-ఆర్టికల్ 21 కమ్యూనికేషన్స్